# పరిచయము

క్రొత్త నిబంధన రచయతలు సంఘములను కనుగొనినప్పుడు, వారు వాటిని వదిలిపేయలేదు. థెస్సలొనీకలో సంఘమును స్థాపించిన, పౌలు మరియు తన సహాపనివారు, అక్కడ ఉన్న శ్రమల వలన బలవంతముగా ఆ బాల్య దశలో ఉన్న సంఘ సభ్యులను విడిచివెళ్లెను (అపొ. 17:1-10). వారు విడిచి వెళ్ళిన కొన్ని నెలల వ్యవధిలో, ఆ సభ్యులను ప్రోత్సహించడానికి మరియు వారిని పరిపక్వతలోనికి తీసుకురావడానికి, రెండు లేఖలు వ్రాయడం జరిగింది. బాల్య దశలో ఉన్న సంఘమునకు వ్రాసిన రెండవ లేఖయే మనము పిలిచే 2 థెస్సలొనీకయులు.

## రచయిత

### అంతర్గత ఆధారము

"పౌలు, మరియు సిల్వానును మరియు తిమోతి" యొక్క పత్రిక అను ఒక ధృవీకరణతో లేఖ ప్రారంభమైనది. 3:17లోని వాక్కులు పౌలు యొక్క రచనయని మరలా ధృవీకరించాయి: "పౌలును నేను నా చేతి వ్రాతతో వందనమని వ్రాయుచున్నాను." అదనముగా, లేఖ యొక్క శైలి మరియు పదములు పౌలు యొక్క ఇతర ఉపదేశాలతో పోలిక కలిగి ఉన్నాయి.

1 మరియు 2 థెస్సలొనీకయులు రెండూ వాటి యొక్క మొదటి వచనాలలో పౌలు, సిల్వాను, మరియు తిమోతిని పేర్కొంటున్నాయి. రెండు లేఖలు కూడా అంతటా "మేము" అను ఉత్తమ పురుషము బహువచన సర్వనామమును ఉపయోగించెను. ఈ ఆధారాలు థెస్సలొనీక సంఘమును స్థాపించుటకు సీల (సిల్వానుకు చిన్న రూపము) పౌలుకు సహాయము చేసినట్లు తెలియజేయు అపొస్తలుల కార్యముల చారిత్రక సమాచారముతో సరిపోతుంది (అపొస్తలుల కార్యముల 17:4).

### బాహ్య ఆధారము

2 థెస్సలొనీకయుల యొక్క పౌలు యొక్క గ్రంథకర్తృత్వం లేఖ బయట నుండి అప్రేరేపితమైన ఆధారాల మద్దతు ఉంది. ఈ లేఖ యొక్క బాహ్యపరమైన ఆధారాలు 1 థెస్సలొనీకయుల యొక్క ఆధారాల కంటే బలమైనవి.

2 థెస్సలొనీకయుల యొక్క పౌలు యొక్క గ్రంథకర్తృత్వంను ధృవీకరించిన కొన్ని పురాతన సాక్షాలు. చిన్న ఆసియాకు చెందిన Polycarp (క్రీ.శ. 135) దాని నుండి ఉటంకించి మరియు అదే సమయములో పౌలును గూర్చి పేర్కొన్నాడు. Marcion యొక్క canon (ప్రేపితమైన పుస్తకముల జాబితా; క్రీ.శ. 140) దీనిని కలిగి ఉంది. Muratorian Fragment (క్రీ.శ. 170) 2 థెస్సలొనీకయులు కలిగి ఉంది. Ireneaus (క్రీ.శ. 180) దీనిని పేరుతో పేర్కొని మరియు దానిని పౌలుదిగా పరిగణించాడు. అలెగ్జాండ్రియా వాడైన Clement (క్రీ.శ. 190) 2 థెస్సలొనీకయులు 3:1, 2ను ఉద్ఘాటించెను.[1]

పైన ఈ అధారాలన్నీ ఉన్నప్పటికీ, పౌలు యొక్క గ్రంథకర్తృత్వంను గూర్చి అభ్యంతరాలు పేర్కొనబడ్డాయి. Robert L. Thomas వాటిలో మూడింటిని తెలిపాడు.[2]

1. *ఈ కడవరి విషయాలు 1 థెస్సలొనీక కంటే వేరు. Parousia*కు (క్రీస్తు రెండవ రాకడ) ముందు అనేకమైన సూచనలు జరుగుతాయని ముందుగానే చెప్పబడిన విషయమును గూర్చి రెండవ థెస్సలొనీకయులకు పత్రికలో చెప్పబడింది, అయితే 1 థెస్సలొనీకయులకులో మాత్రం సంభవించుటకు సమీపముగా ఉన్నట్లు కనిపిస్తుంది. అయితే, మనం చూసిన విధంగా, ఒకరు 2 థెస్సలొనీకయులకును వివరించగా, అలాటి స్పష్టమైన భిన్నాలు మాయమైపోతాయి. థెస్సలొనీకలో ఉన్నటువంటి వివిధ పరిస్థితులు వివిధ ప్రాధాన్యతలవైపు దృష్టిని మలచుటకు పిలుపునిస్తుంది, కానీ 2 థెస్సలొనీకలో చెప్పబడినదానికి 1 థెస్సలొనీకలో రెండవ రాకడను గూర్చి చిత్రము యొక్క వివరాలకు వ్యతిరేకంగా లేదు.

2. *చివరి తీర్పును గూర్చిన ఈ పత్రికలోని దృక్పథం వేరే పత్రికలలో పౌలుకు దీనిపై ఉన్న దృక్పథం భిన్నంగా ఉంటుందని తెలియజేస్తుంది.* దీనిని ఎవరైతే కష్టంగా ఉన్నదని రూఢిగా చెప్పినప్పుడు, హింసకులు శిక్షించబడతారు మరియు హింసించబడినవారు ఉపశమనం పొందుతారు అని అధ్యాయము 1లో చెప్పబడిన విధి తలక్రిందులు గూర్చి గమనించాలి (1:5-10). ఇలాటి బోధన తర్వాత తరాలకు చెందినదని విమర్శకులు చెప్తారు. పౌలు అతని మునుపటి చివరి విషయాల వెల్లడియగుట అను విషయమునకు ఇతర ప్రమాణాలను జతచేయలేడని (పరిశుద్ధాత్మ సహాయం ద్వార) అలాటి వాదనలు అనుకొంటాయి. జతపరచబడి "ఇతర ప్రమాణాలు"గా పిలువబడినవి పౌలు వెల్లడిపరచినదానికి వ్యతిరేకంగా నిలువవు; అవి కేవలం జోడించబడి మరియు పరిపూర్ణమైన చిత్రమును ఇచ్చుటకు సహాయపడతాయి.

థెస్సలొనీక క్రైస్తవులు మరింత తీవ్రమైన హింసలను పొందగా (2 థెస్స. లో స్పష్టమౌతుంది), ఒకానొక దినమందు వారు "ఉపశమనం" పొందుతారనే హామీ కొరకు గొప్ప అవసరతలో ఉన్నారు. ఇది మొదటి శతాబ్దపు మధ్య కాలములోని పత్రిక అనుటకు రుజువులు ఉన్నాయి (క్రింది ఇవ్వబడిన), మరియు హింసకులు శిక్షించబడుట మరియు హింసింపబడిన వారు ఉపశమనం పొందుట అనే భాగమును

ఇది కలిగియుంది. తరువాత తరములవారికి ఇలాటి బోధన అంతగా అవసరం ఉండదు అని చెప్పుటకు కారణం ఏమీ లేదు.

ఇలాటి సిద్ధాంతమే ఇతర వాక్యాలలో కనబడుతుంది. ఈ పత్రిక కంటే దశాబ్దాల ముందు యేసు పెదవులపై ఇది కనిపిస్తుంది (లూకా 16:25; మత్తయి 25:31-46). క్రీస్తుకు యేడు వందల సంవత్సరముల ముందు యెషయా చెప్పాడు (యెషయా 66:15-24). రోమా. 2:5-10లో కూడా పౌలు చెప్పాడు. అందుచేత ఈ వాదం చెల్లనిది.

3. *క్రీస్తు యొక్క దైవిక లక్షణాలు మరియు ఆయనకు అప్పగించిన కర్తవ్యాలను గూర్చిన దృశ్యాలు పౌలు కాలం తరువాత అభివృద్ధి చెందినవి.* "మన ప్రభువైన యేసుక్రీస్తును, మనలను ప్రేమించి, కృపచేత నిత్యమైన ఆదరణయు శుభ నిరీక్షణయు అనుగ్రహించిన మన తండ్రియైన దేవుడు" అని 2 థెస్సలొనీక 2:16లో చెప్పబడిన వాక్యభాగంపై ఇలాటి అభ్యంతరాలు ఆధారడి ఉంటాయి. అలాటి అభ్యంతరాల ద్వార ఏర్పడిన సమస్య ఏంటంటే క్రీస్తు దైవత్వమును మాత్రమే కలిగిలేడు గానీ తండ్రి కంటే ముందుగానే ఆయన పేర్కొనబడ్డాడు, 1 థెస్స. 3:11లో తండ్రి ముందుగా పేర్కొనబడ్డాడు అనుదానికి ఇది భిన్నంగా ఉంది. "ఈ విధమైన యేసు మహిమ," అనేది "పౌలుకు తరువాత అభివృద్ధిచెందిన" అంశం అని అభ్యంతరాలు తెలియజేస్తున్నాయి. అయితే 1 థెస్సలొనీకయులకు కూడా క్రీస్తు దైవత్వం గలిగినవాడని చెప్తుంది (1:1; 2:14; 3:11, 12; 5:28). ఒకప్పుడు ఇద్దరు కూడా దైవత్వం గలవారిగా అంగీకరించబడ్డారు, ఏది ముందు పేర్కొనబడెను అనేది అంత ప్రాముఖ్యము కాదు. 2:16, 17 సందర్భంలో, వారి హృదయాలు ఆదరణపొంది మరియు బలపరచబడాలి అని పౌలు ప్రార్థన చేయుచున్నప్పుడు, యేసు "మానవునికి మరియు దేవునికి మధ్యవర్తి" కాబట్టి ఆయనను ముందుగా పేర్కొనడములో అర్థముంది (1 తిమోతి 2:5). అందుచేత, Thomas చెప్పినట్లుగా, "అంతర్గత పరిశీలనలపై ఆధారపడిన ఈ వాదనలన్నీ పత్రిక యొక్క స్వీయ వాదనలు మరియు పౌలు గ్రంథకర్తత్వమునకు ఉన్న బలమైన సంప్రదాయ దృక్పథమును పడగొట్టడానికి సరిపోదు."[3]

## సందర్భము, తేదీ, మరియు రచనా ప్రదేశము

1 థెస్సలొనీకయుల పత్రిక యొక్క పరిచయ భాగములో తెలిపిన విధముగా, పౌలు క్రీ.శ. 50 లేక 51 యొక్క ఆరంభములో థెస్సలొనీకయ సంఘమును స్థాపించాడు. 51వ సంవత్సరము యొక్క తరువాత భాగములో అతడు కొరింథు నుండి 1 థెస్సలొనీకయుల పత్రికను వ్రాశాడు. ఆతడు బహుశా కొరింథులో రెండు సంవత్సరాలు బసచేసి (అపొస్తలుల కార్యముల 18:11), మరియు అతడు అక్కడ ఉన్నప్పుడు, తిమోతి మరియు సిల్వాను అతనితో ఉండిరి. తిమోతి, తరువాత, పౌలుతో ఎఫేసుకు వెళ్లెను, కానీ సీల కొరింథు మరియు ఎఫేసు మధ్యలో తప్పుకున్నాడు. వారు ముగ్గురు మరలా కలుసుకున్నట్లు వ్రాతపూర్వక ఆధారాలు

ఏమీ మనకు లేవు. 2 థెస్సలొనీకయులు వ్రాసినప్పుడు, వారు కలిసి ఉన్నారు, మరియు ఇది కొరింథు నుండి వ్రాయబడినది అని అధిక సంభావ్యతను కలిగిస్తుంది.

తిమోతి థెస్సలొనీక నుండి వచ్చిన వెంటనే మొదటి పత్రిక కొరింథు నుండి వ్రాయబడినది (1 థెస్స. 3:1-8). స్పష్టంగా, మొదటి రచన వ్రాసిన వెంటనే, పౌలు సంఘము యొక్క సమస్యలను "వినుట" మొదలుపెట్టెను (2 థెస్స. 3:11), గనుక అతడు రెండవది వ్రాసెను. తెలుపబడిన సమస్యలు కొంత భిన్నంగా ఉన్నప్పటికీ గానీ ఈ లేఖ తరువాత వెంటనే వ్రాయబడెను అనుటకు నిర్ధారణగా అవి రెండవ రాకడకు సంబంధించినవే. అందువలన, ఈ రెండవ లేఖ బహుశా క్రీ.శ. 52లో వ్రాయబడెనని తెలుస్తుంది, ఆరు నెలల కంటే తక్కువ కాలములో లేదా కాబట్టి మొదటి లేఖ తరువాత.

పౌలు సంఘములో జరుగుతున్న సమస్యలను గూర్చి ఎలా తెలుసుకున్నాడో మనకు తెలియదు (3:11). ఒకవేళ ప్రధాన వాణిజ్య కేంద్రమైన కొరింథు మీదుగా ప్రయాణము చేస్తున్న ఒక థెస్సలొనీక యాత్రికుని నుండి తెలుసుకొని ఉండవచ్చు.

## ఉద్దేశాలు మరియు చర్చనీయాంశాలు

మొదటి లేఖలో తన యొక్క నిర్దోషత్వమును గూర్చి పౌలు యొక్క సమగ్రత ఆమోదించబడినది (1 థెస్స. 2:1-4). నిజానికి, అతడు దానితో పోలిన వాటిని వెంటనే రెండవ లేఖలో పునరావృతం చేయలేదు. అలాగే, ఎక్కువ భాగము, విశ్వాసములో నిలిచి స్థిరంగా ఉండాలని వారిని మందలించినట్లుగా అనిపిస్తుంది (1 థెస్స. 5:1-11).

అతడు క్రీస్తు యొక్క రెండవ రాకడను గూర్చి థెస్సలొనీకయుల యొక్క అపార్థాలను సరిదిద్దుటలో అంతంతమాత్రంగానే సఫలీకృతుడయ్యాడు. తను కొన్ని విషయాలు స్పష్టపరిచి యుండగా, అవి సరిగ్గా మొదటి లేఖలోని తప్పుగా అర్థంచేసుకొనిన భాగాలే. అబద్ధ బోధకులు పౌలు యొక్క సొంత ప్రకటనలను దుర్వినియోగము చేస్తున్నారు. స్పష్టంగా కొన్ని ప్రభువు యొక్క దినము ఇప్పటికే వచ్చెను అనునవి (2 థెస్స. 2:1-3), మరియు వారు పౌలు ఈ మేరకు వ్రాసినట్లు పేర్కొన్నారు. అందువలన, అతని యొక్క బోధనలను మరియొకసారి వివరించేందుకు పౌలు ఈ పత్రికను వ్రాసాడు. ఈ లేఖ యొక్క ఉద్దేశాలు ఏవనగా . . .

- రెండవ రాకడ అంశమును గూర్చి స్పష్టపరుచుట. ఒక కల్పితమైన-పౌలు లేఖ సమస్యను సంక్లిష్టం చేసింది (2:2 చూడండి).
- తన నియమాలకు విధేయత చూపకుండా తిరిగి పనిచేయుటకు వెళ్లే వారితో ఎలా వ్యవహరించాలో చెప్పుటకు. 1 థెస్సలొనీకయులు వ్రాసినప్పటినుండి పరిస్థితి మరింత దిగజారిపోయింది.
- హింస మరింత తీవ్రమైనందున విశ్వాసులను ప్రోత్సహించుటకు వ్రాసెను.

పత్రికలోని ముఖ్యమైన అంశాలు మొదటి పత్రికలో తెలుపబడిన వాటిని పోలి ఉన్నాయి: ముగ్గురు వ్యక్తులలో ఒకే నిజమైన దేవుడు (1:1, 2; 2:13, 14), క్రీస్తు యొక్క దైవత్వము (2:16, 17), లేఖనముల యొక్క ప్రేరణ (3:6, 15), సిలువలో నుండి వచ్చు రక్షణ (2:13, 14), క్రైస్తవ పని నియమాలు (3:6-15), మరియు ప్రార్థన యొక్క విలువ (1:11; 2:16, 17; 3:5, 16).

## విషయ సూచిక[4]

I. ప్రోత్సాహము (అధ్యా. 1)
   A. శుభములు (1:1, 2)
   B. థెస్సలొనీకయుల యొక్క పట్టుదల కొరకు కృతజ్ఞత (1:3, 4)
   C. దేవుని యొక్క నీతియుక్తమైన తీర్పు మరియు క్రీస్తు యొక్క రెండవ రాకడ (1:5-10)
   D. విన్నపము (1:11, 12)

II. బోధ (అధ్యా. 2)
   A. క్రీస్తు యొక్క రెండవ రాకడ (2:1-12)
      1. ఆయన రెండవ రాకడ ఇంకా సంభవించలేదు (2:1, 2)
      2. ఆయన రాకడకు ముందు జరుగబోవు సంగతులు (2:3-12)
   B. కృతజ్ఞత మరియు మందలింపు (2:13-15)
   C. థెస్సలొనీకయుల కొరకు ప్రార్థన (2:16, 17)

III. మందలింపు (అధ్యా. 3)
   A. పౌలు మరియు తన సహపనివారి కొరకు ప్రార్థించమని విన్నపము (3:1, 2)
   B. ప్రభువు మీద మరియు థెస్సలొనీకయుల మీద ఉన్న నిశ్చయతను గూర్చిన కథనము (3:3-5)
   C. ప్రభువులో మరియు థెస్సలొనీకయులలో విశ్వాస ప్రకటన (3:6-15)
   D. ముగింపు (3:16-18)

# అన్వయము

## బోధకులారా, బోధిస్తూనే ఉండండి!

దైవ-ప్రేరిత సందేశము 1 థెస్సలొనీకయులకు వ్రాయుట ద్వారా థెస్సలొనీకయలో ఉన్న క్రైస్తవుల యొక్క సమస్యలు మరియు శోధనలు ఒకవేళ పరిష్కారమౌతాయని పౌలు నిరీక్షించి ఉండవచ్చు. అలా జరుగలేదు. స్పష్టంగా, కొన్ని నెలల తరువాత, కొన్ని అవే సమస్యలు అప్పటికి ఉండి, కొత్త సమస్యలు కూడా కనిపించాయి!

వారి బోధకులు ఏమి చేసారు? వారు అలాటి ఎదగని సహోదరుల విషయంలో చేతులు కడుగుకొనిరా? కొంత మంది దోషపూరితంగా ఉన్నందుకు లేదా కొంతమంది తీవ్రమైన హింస క్రింద క్రుంగిపోయినందుకు నూతనమైన సహోదరులను కటినంగా దండించిరా? ఆందోళన చెందకుండా కేవలం వారి తరుణదశలోనే ఉండాలని వారికి చెప్పారా?

కాదు! ఇవేమీ వారు చేయలేదు. సలహా ఇచ్చేందుకు, వివరించేందుకు, మరియు ప్రోత్సహించేందుకు వారు మరియొక లేఖను ఈ పోరాడుతున్న సహోదరులకు పంపెను. వారు ఈ తరుణదశలో ఉన్న క్రైస్తవులు భోదించబడాలని విశ్వసించారు, మరియు పౌలు, సీల, మరియు తిమోతి భోదించాలనుకున్నారు. ఈ లేఖ బోధనలో, ప్రోత్సహించుటలో, మరియు ఇతరులతో సంభాషించుటలో ఒక వేల వారు ఇబ్బందులలో కొనసాగుతున్నా లేదా వారి జీవితాలలో కొత్త సమస్యలు ఉన్నా పట్టుదల కలిగి ఉండుటకు మనకు ఒక పాఠంగా ఉంది. కష్టాలలో ఉన్న ఇతరులకు మనం ఏవిధముగా సహాయ కరముగా ఉండాలి?

*దేవుని వాక్యము వివరించుటలో ఓర్పు కలిగి యుండాలి.* మనం భోధించిన పాఠం మన చుట్టూ ఉన్నవారందరూ దానిని అర్థం చేసుకోవాలని, దానిని నమ్మాలని, దానిని గుర్తించుకోవాలని, మరియు సాధన చేయాలని అనుకొంటూ ఉంటాం. అది అలా కాదు. అసలైన మరియు శాశ్వత మార్పులను కలిగించుట చాలా మందికి కష్టతరం. సామర్థ్యం, అంగీకారం, జ్ఞానం, తెలివి, సామాజిక మరియు కుటుంబ వాతావరణాలలో మార్పులను బట్టి, మరియు సందేహం లేకుండా ఇతర విషయాలు మార్పుకు ఆటంకాలుగా ఉంటాయి. సూచనలు విన్న మరియు వాటిని ఆచరణలో పెట్టే మధ్య మార్గంలో ప్రతీ అడుగు వద్ద, విధేయత అను ప్రక్రియ పట్టాలు తప్పుతుంది.

ఫలితముగా, ఏమి బోధించుచున్నారో వారికి పూర్తిగా అర్థమయ్యే వరకు ఓపికగా వివరించే బైబిలు సూత్రాలు ప్రజలు కలిగియుండుట అవసరమైయున్నది. వారి ప్రశ్నలకు జవాబునివ్వాలి మరియు ఆ విషయము మీద వారి తప్పుడు ఆలోచనలను తప్పక సరి చేయాలి. ఉపయోగించిన పదములు, వారు చెప్పబడిన విధానము, ఇవ్వబడిన దృష్టాంతములు, మరియు ముందు ఉంచబడిన ఉదాహరణలు దేవుని చిత్తమును అర్థము చేసుకొనుటకు ఒక వ్యక్తి సామర్థ్యానికి అంతరాయము కలిగిస్తుంది

లేదా విస్తరింపజేస్తుంది.

ఇది ఎందుకు అంత ప్రాముఖ్యమైనది? ఎందుకనగా ఆత్మల రక్షణ అపాయములో ఉన్నది! “నిన్ను గూర్చియు నీ బోధను గూర్చియు జాగ్రత్త కలిగియుండుము, వీటిలో నిలుకడగా ఉండుము; నీవీలాగు చేసి నిన్నును నీ బోధ వినువారిని రక్షించుకొందువు” అని తిమోతి చెప్పబడినాడు (1 తిమోతి 4:16). వారి ఆత్మలను రక్షించుకొనుటతో ప్రజలకు సహాయము చేయుటలో అతడు జాగ్రత్తగా, పరిపూర్ణముగా, మరియు స్థిరముగా ఉండవలెను.

*సలహాలు మళ్లీ మళ్లీ చెప్పుటకు సిద్ధముగా ఉండుడి.* ఒక విషయమును ప్రజలు పూర్తిగా అర్థము చేసుకొని మరియు నమ్మినప్పుడు, వారు దానిని గుర్తుంచుకొని మరియు దానిని అనుసరించాలని లేదు. ఒకడు అర్థము చేసుకొని ఆ బోధను అంగీకరించినప్పటికీ కూడా తన స్వంత సందర్భమునకు దానిని అనువర్తించడం వాడు మరచిపోతాడు. మనము ఏమి చెబుతామో దానిని మరలా ఒకవేళ మళ్లీ చెప్పుచుండవలెను, కొన్ని వారాలు లేదా కొన్ని సంవత్సరముల తరువాత, ఆ బోధకు గొప్ప ప్రభావము ఉండొచ్చు.

అయన అపొస్తలుల ద్వారా యేసు యొక్క బోధనలను వినిన మొదటి శతాబ్దంలోని క్రైస్తవులు ఈలాగు చెప్పబడినారు, “అయితే ప్రియులారా, అంత్యకాలమునందు తమ భక్తిహీనమైన దురాశల చొప్పున నడుచు పరిహాసకులుందురని మన ప్రభువైన యేసుక్రీస్తు అపొస్తులులు పూర్వమందు మీతో చెప్పిన మాటలను జ్ఞాపకము చేసికొనుడి” (యూదా 17); “పరిశుద్ధ ప్రవక్తలచేత పూర్వమందు పలుకబడిన మాటలను, ప్రభువైన రక్షకుడు మీ అపొస్తులుల ద్వారా ఇచ్చిన ఆజ్ఞను మీరు జ్ఞాపకము చేసుకొనవలెను” (2 పేతురు 3:2).

బోధను స్వీకరించిన క్రైస్తవులు వారు ఏమి ఆలోచించుచున్నారో జ్ఞాపకము చేయబడినారు: “. . . అదే సంగతులను మీకు వ్రాయుట నాకు కష్టమైనది కాదు, మీకు అది క్షేమకరము” (ఫిలిప్పీ. 3:1); “మరియు మన ప్రభువైన యేసుక్రీస్తు నాకు సూచించిన ప్రకారము . . . మిమ్మును రేపుట న్యాయమని యెంచు కొనుచున్నాను” (2 పేతురు 1:13); “ప్రియులారా, యీ రెండవ పత్రిక మీకిప్పుడు వ్రాయుచున్నాను మీకు జ్ఞాపకము చేసి, నిర్మలమైన మీ మనస్సులను రేపుచున్నాను” (2 పేతురు 3:1).

క్రీస్తు యొక్క రెండవ రాకడను గూర్చి *మరలా* థెస్సలొనీకయులకు చెప్పడములో అవసరమున్నదా? పనిచేయుటకు సిద్ధముగా ఉండుటకు వారిని *మరలా* ప్రోత్సహించాలా? హింసలను భరించుటకు *ఎక్కువ* ప్రోత్సాహము వారికి అవసరమా? ప్రతీ సందర్భములో జవాబు అవును అనే, మరియు అందుచేత ఈ రెండవ పత్రిక మరలా చెప్పబడినది మరియు దేవుని యొక్క బోధనలు వివరించబడినాయి. అతని బోధనలు మళ్లీ మళ్లీ చెప్పుటకు యోగ్యమైనవి!

పూర్వపు పాఠాలు జ్ఞాపకము ఉంచుకొనవలెనని లేదా విశ్వాసము యొక్క

ప్రాథమిక సిద్ధాంతాలను ప్రజలు తప్పక అంగీకరించుదురని మనము ఎప్పుడు అనుకొనకూడదు. మరలా మరలా, వారి జీవితాలకు దేవుని బోధనలను వారికి ఇచ్చుటలో మనము ఎప్పుడు ఉపశాంతి కలుగజేసుకొనకూడదు!

*సహోదరులను ప్రోత్సహించుటలో సామ్యముగా ఉండుడి.* నేర్చుకొనుటలో మరియు దేవుని చిత్తమును అనుసరించుటలో శ్రమలను కఠిన పద్ధతిలో వ్యవహరించుటకు బోధకులు కొన్నిసార్లు శోధింపబడుతుండవచ్చు. బోధించుటకు ప్రయత్నించువారు "ఎందుకు పనికిరానివారు" అను భావమును మనము తెలియజేతుము లేదా మనము చెప్తాము. వారి విషయములో ఉన్న మొండితనమును కాకుండా, మనకు ఓర్పు లేకపోవుటను ఇది తరచూ సూచిస్తుంది.

ప్రతి విద్యార్థిలో మరియు స్నేహితునిలో ఉన్న గరిష్ట సంభావ్యమును మనము చూడవలెను మరియు ప్రోత్సహించవలెను. దాని ప్రభావము చూచుటకు ఒకపేళ వారాలు, నెలలు, లేదా సంవత్సరములు కూడా పట్టొచ్చు. థెస్సలొనీకయుల సంఘమునకు ఉన్న రెండవ పత్రిక, అదే విధముగా మొదటిది, ఈ క్రైస్తవుల యొక్క సామర్థ్యమును బోధకులు చూడవలెనని కనుపరుస్తుంది.

"నీవు దానిని చేయగలవు"; "నీవు దాచగలవని మేము ఖచ్చితముగా చెప్పుచున్నాము"; "నీవు జయించగలవని మేము నమ్మకము కలిగియున్నాము" అనునవి 3:4లో భావమును వ్యక్తముచేయు పద్ధతులు. మనకు మరియు మనము బోధించుటకు ప్రయత్నించు మరియు ప్రోత్సహించు వారి మధ్యనున్న ప్రోత్సాహపరచు సంబంధము దేవుడు ఏమి కావాలనుకొంటున్నాడో అర్థముచేసుకొనుటకు వారికి సహాయపడుటలో అది ఎప్పుడు సహాయపడుతుంది. దేవుడిచ్చిన వారి సామర్థ్యమును గుర్తించి మరియు దానంతమట్టుకు దేవుని సహాయముతో జీవించుటకు అన్వేషించులాగున అటువంటి ప్రోత్సాహకరమైన ప్రసంగమును మన జీవితాలలో అభివృద్ధిపరచుకొనులాగున మనము లక్ష్యము పెట్టుకొనవలెను.

*ముగింపు.* క్రీస్తులో ప్రోత్సాహము కలిగిన ఒక సహోదరుడు అని మనకు తెలిసిన అపొస్తలుడు - అపొస్తలుని దగ్గర నుండి మనము ఒక పత్రికను పొందుకొనినట్లైతే, మనము దానిని ఖచ్చితముగా చదువుతాము. మనము దానిని ఉంచుకొని మరియు ఇచ్చిన సలహాను అనుసరిస్తాము.

ఒక కోణములో, మనకు ఇటువంటి అనేక పత్రికలున్నవి. వాటిలో రెండు థెస్సలొనీకలో ఉన్న క్రైస్తవులకు వ్రాయబడినవి, కానీ అవి మనకు అంతే ముఖ్యమైనవి. ఏ పరిస్థితులైనాసరే, మనము యేసును అనుసరించుటలో కొనసాగు నిమిత్తము వారు భద్రపరచిరి. మనము వాటిని నిలువచేసుకుందాము, జ్ఞాపకము చేసుకొందాము, మరియు అనుసరించుదాము. TP

## సిద్ధపడియుండుట

తోటను గురుగులు లేకుండా ఉంచుటకు ఒక యౌవనస్తుడు అధికారము

ఇయ్యబడినాడు. తనకివ్వబడిన సవాలును పూర్తిచేయుటలో తను చాలా నమ్మకముగా ఉండెను. తనతో పాటు ఒక స్నేహితుడు కలిసి తోటనంతా చూచుచుండగా, "యజమానుడు రేపు రావాలని నువ్వు అంచనా వేయుచున్నట్టు నీవు ఈ తోటను ఉంచుతున్నావని నేను నమ్ముచున్నాను," అని అతడు వ్యాఖ్యానించాడు. "కాదు. దాని యజమానుడు *ఈ రోజు* రావలెనని నేను అంచనావేయుచున్నట్టు నేను ఈ తోటను ఉంచుతున్నాను," అని యౌవనస్తుడు వెంటనే జవాబిచ్చెను. మనము తోటను ఎలా ఉంచుతున్నాము అనుదానినే కాకుండా, ప్రభువు రాకడ దృష్టిలో మనము మన జీవితాలను ఎలా ఉంచుకొనవలెను అనుదానిని కూడా అతని వ్యాఖ్య సూచిస్తుంది. *తన రాకడ కొరకు* మనము *ఇప్పుడు* సిద్ధమా?

1 థెస్సలొనీకయుల కంటే వ్యత్యాస దృక్పథముతో 2 థెస్సలొనీకయులు దేవుని రాకడను పరిశీలిస్తుంది. ఈ పౌలు యొక్క రెండవ పత్రిక రెండవ రాకడను ఒక ఉపశమనముగా, ఒక ప్రతీకార చర్యగా, మరియు జ్ఞాపకము చేయునదిగా చర్చిస్తుంది. మొదటి అధ్యాయము ఒక ప్రోత్సాహము, రెండవ అధ్యాయము ఒక వివరణ, మరియు మూడవ అధ్యాయము ఒక హెచ్చరిక.

మొదటి దానికి సారూప్యముగా ఈ పత్రికలో చాలా ఉంది. మొదటి థెస్సలొనీకయులు దాని నేపథ్యమును, "రెండవ రాకడ"గా కలిగియున్నది. రెండవ థెస్సలొనీకయులు దాని నేపథ్యమును, "రెండవ రాకడను గూర్చి సహనముతో వేచియుండుడి"గా కలిగియున్నది. "యేసు వచ్చుచున్నాడు," పౌలు ఇక్కడ చెప్పెను, "కానీ అతడు వెంటనే రావడం లేదు. ఆయన వచ్చుటకు ముందు ఏదో ఒకటి సంభవించవలెను. 'పాప మనుష్యుడు' మొదట రావలెను. పాప మనుష్యుడు" లేదా "న్యాయరహితమైన మనుష్యుడు" అనుదాని గురించి వివరముగా వర్ణించినందువలన ఈ పత్రిక ఒక ప్రత్యేకత కలిగియున్నది. EC

---

సూచనలు

[1]Polycarp *Epistle to the Philippians* 11.3, 4; Ireneaus *Against Heresies* 3.6.5; and Clement of Alexandria *Stromata* 5.3. [2]Robert L. Thomas, "2 Thessalonians," in *The Expositor's Bible Commentary*, ed. Frank E. Gaebelein (Grand Rapids, Mich.: Zondervan, 1978), 11:302. [3]Ibid., 303. [4]Raymond C. Kelcy, *The Letters of Paul to the Thessalonians*, The Living Word Commentary, vol. 13 (Austin, Tex.: R. B. Sweet Co., 1968), 134 నుండి తీసుకొనబడినది.